క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతనతో శాంతియుత జీవనం

తెలకపల్లి: ఆధ్యాత్మికతతోనే శాంతియుత జీవనం సాధ్యమని ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద 3వ రోజు శుక్రవారం ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ, ఆంజనేయస్వామి, మల్లికార్జున, శివస్వాముల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేఖ, గ్రంథాలయ చైర్మన్ హనుమంతురావు, ఉపసర్పంచ్ కృష్ణయ్య, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం

వెల్దండ: మండల పరిధిలోని బొల్లంపల్లికి చెందిన భూతరాజు అంజయ్య అకస్మాత్తుగా మృతి చెందారు. హైదరాబాదులోని జీయగుడా కమేల యాదవ సంఘం అధ్యక్షుడు జక్కుల చిన్న జంగయ్యయాదవ్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్ ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

పెద్దకొత్తపల్లి: మండలంలోని జొన్నలబొగుడకి చెందిన రాత్లావత్ రామచందర్‌కు వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 47వేల చెక్కును ఆ గ్రామ బీఆర్‌ఎస్ నాయకుడు రవి నాయక్ పంపిణీ చేశారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

తెలకపల్లి: మండల పరిధిలోని బొప్పల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పరీక్షా ప్యాడ్‌లను అందజేశారు. పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బి.ప్రభాకర్, సునీల్‌కుమార్‌లు విద్యార్థులకు ప్యాడ్లను వితరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్, శ్రీనివాసులు, టి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రేపు సీఓఈలో ప్రవేశ పరీక్ష

మన్ననూర్: 2023–24 విద్యా సంవత్సరానికి సీఓఈ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు టీఎస్‌డబ్ల్యూఆర్ సీఓఈ సెట్ నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు మన్ననూర్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

బిజినేపల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియల్ సీఓఈలలో అడ్మిషన్ల కోసం మార్చి 5వ తేదిన నిర్వహించే ప్రవేశ పరీక్షల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి శుక్రవారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు.

పాఠశాల పరిశీలన

తాడూరు: మండలంలోని పోలుమూరు, గుట్టలపల్లి ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ భాస్కర్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని రికార్డులు, మధ్యాహ్న భోజనం, తొలిమెట్టు శిక్షణకు సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ రంగంలో పనిచేస్తున్న 70వేల మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, మల్లేశ్, అశోక్, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, కార్యదర్శి పార్వతమ్మ, ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత, అధ్యక్షురాలు రజియా, చంద్రకళ, వెంకటమ్మ, మాసమ్మ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

అచ్చంపేట రూరల్: మండలంలోని ఓ గ్రామానికి చెందిన 19ఏళ్ల యువతి అదృశ్యమైందని, తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిద్దాపూర్ ఎస్‌ఐ గురుస్వామి కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 28న ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయిందన్నారు. బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో తండ్రి ఫిర్యాదు చేశాడు. అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని, అతనిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఎమ్మెల్యే పరామర్శ

చారకొండ: ఇటీవల హైదరాబాద్ శివారులో తన స్నేహితుడి చేతిలో మృతి చెందిన నవీన్ కుటుంబాన్ని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శుక్రవారం మండలంలోని వంకరాయితండాలో వారి నివాసంలో పరామర్శించారు. అనంతరం నవీన్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు విజేందర్ గౌడ్, సర్దార్‌నాయక్, గురువయ్య గౌడ్, నరేష్ నాయక్, ప్రశాంత్ నాయక్ తదితరులు ఉన్నారు.

గ్యాస్ ధరల పెంపుపై ఆగ్రహం



ఉప్పునుంతలలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



వెల్దండలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ: బీజేపీ ప్రభుత్వం ప్రజలపై వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి భారం వేస్తుందని ఎంపీ రాములు పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదప్రజలపై భారం మోపుతుందన్నారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, సర్పంచ్ భూపతిరెడ్డి ఉన్నారు.

ఖాళీ గ్యాస్‌సిలిండర్లతో నిరసన..

మండల కేంద్రంలోని హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తు శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఖాళీ గ్యాస్‌సిలిండర్లతో నిరసన తెలిపారు. ధర్నాలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు భూపతిరెడ్డి, నాయకులు వెంకటయ్య, పత్యనాయక్, అలీ, ఆనంద్, శేఖర్ ఉన్నారు.

కోడేరు: పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో టీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వంటావార్పు చేసి నిరసన తెలిపారు.

బల్మూర్: బీజేపీ పాలనలో సామాన్య ప్రజలు నిత్యావసర వస్తువులు కొనలేని స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారని ఎంపీపీ వేనేపల్లి అరుణ విమర్శించారు.

అమ్రాబాద్: ఆదాయం రెండు రెట్లు పెంచుతామని చెప్పి గ్యాస్ ధరలు మూడు రెట్లు పెంచారని జెడ్పీటీసీ సభ్యుడు రాంబాబునాయక్ అన్నారు.

లింగాల: కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను మరోసారి పెంచి సామాన్యుడిపై పెనుభారం మోపిందని బీఆర్‌ఎస్ శ్రేణులు నిరసనలు వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధీర్‌గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా ఏర్పాటు చేశారు.

పెంట్లవెల్లి: బీజేపీ ప్రభుత్వం ప్రజల కడుపు కొడుతుందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు అన్నారు. సిలిండర్ ధరల పెంపకంపై శుక్రవారం పాత బస్టాండ్‌లో నిరసన వ్యక్తం చేశారు.

ఉప్పునుంతల: కేంద్ర ప్రభుత్వ అసమర్థత పాలనతో వంటగ్యాస్ ధరలు నియంత్రణ లేకుండ పెరుగుతున్నాయని బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు, అచ్చంపేట పాలశీతలీకరణ కేంద్రం చైర్మన్ గోపాల్‌రెడ్డిలతోపాటు నాయకులు ఆందోళన వ్యక్తంచేశారు. శుక్రవారం స్థానిక పోచమ్మ చౌరస్తాలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు.



బల్మూర్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

బీఆర్‌ఎస్ నాయకుల ఆందోళన



కొల్లాపూర్‌లో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తోందని, పెట్టుబడి దారులకోసమే పనిచేస్తోందని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. గ్యాస్ సిలిండర్ల ధరల పెంపును నిరసిస్తూ శుక్రవారం ఎన్టీఆర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. వంటగ్యాస్ సిలిండర్లను రోడ్డుపై ఉంచి, పూలమాలలు వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బోజ్యానాయక్, నాయకులు రఘువర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రాంచందర్‌యాదవ్, జాఫర్, చంద్రశేఖరాచారి, కాటం జంబులయ్య, రుక్మద్దీన్, గాలియాదవ్, ఎల్లగౌడ్, హరికృష్ణ, సాయిరాంయాదవ్ పాల్గొన్నారు.

బీజేపీ గద్దె దింపాలి

చారకొండ: కేంద్రంలో బీజేపీని గద్దె దింపేవరకు పోరాడుదామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. వంటగ్యాస్ ధర పెరుగదలను నిరసిస్తు శుక్రవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఖాళీ సిలిండర్‌లతో చేపట్టిన ధర్నాకు ఎమ్మెల్యే హాజరై నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల విజేందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గురువయ్య గౌడ్, ఎంపీటీసీ లక్ష్మణ్, సర్పంచ్‌లు నరేష్ నాయక్, ప్రశాంత్, శ్రీను మండల కోఆప్షన్ సభ్యులు సలీం ఉన్నారు.



చారకొండలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

గ్యాస్ ధరలను తగ్గించాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌జీ, కేశవులు గౌడ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, రాష్ట్ర రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణాజీ, సీపీఐ మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో శుక్రవారం సీపీఐ నాయకులు నిరసన చేపట్టారు. పెరిగిన వంటగ్యాస్ సిలిండర్ ధరలను నిరసిస్తూ గ్యాస్ సిలిండర్‌కు పూలదండ వేసి దండం పెట్టారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మామిడిచెట్ల వెంకటస్వామి, కిరణ్‌కుమార్, శివుడు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ విద్య అవసరం



అచ్చంపేట రూరల్: విద్యార్థులు ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలని షీ టీం కానిస్టేబుళ్లు వెంకట్‌నాయక్, పాండు కోరారు. శుక్రవారం పట్టణంలోని గౌతమి స్కూల్ ఆవరణలో మహిళా చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆపద సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లెప్రకృతివనంలో ఎగిసిన మంటలు



పల్లెప్రకృతివనంలో చెలరేగిన మంటలు

కల్వకుర్తిరూరల్: మండలంలోని జీడిపల్లిలో ఉన్న బృహత్ పల్లె ప్రకృతివనంలో శుక్రవారం మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో పల్లెప్రకృతివనంలోని చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకున్నాయని చెబుతున్నప్పటికి విద్యుత్ అధికారుల అలాంటిదేమీ లేదంటున్నారు. ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీఓ దేవేందర్ ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వచ్చిన ఫైరింజన్‌లతో మంటలు ఆపే ప్రయత్నం చేశారు. పచ్చనిచెట్లు, వివిధ రకాల పండ్లు, పూల మొక్కలతో ఆహ్లాదకరంగా ఉన్న బృహత్ పల్లెప్రకృతివనంలో మంటలు చెలరేగడంపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని సర్పంచ్ కల్పనా కృష్ణయ్య, ఉపసర్పంచ్ ఖాజ డిమాండ్ చేశారు.

ఆయిల్‌పాం సాగు లాభదాయకం



అవగాహన కల్పిస్తున్న ఏఓ నాగార్జునరెడ్డి

లింగాల: ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను మార్పు చేసుకోవాలని ఏఓ నాగార్జునరెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని సూరాపూర్ రైతు వేదికలో యాసంగి పంటలు, ఆయిల్‌పాం సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. యాసంగిలో ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని ఏఓ రైతులను కోరారు. పంట సాగుకు సన్నద్ధం కావాలని రైతులను కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహ, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు బాత్క శ్రీనివాసులు, ఏఈఓ చీన్యానాయక్, రైతులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వాలు

మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న మాజీ మంత్రి నాగం

తెలకపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నాయని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గడ్డంపల్లిలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రం గ్యాస్ ధర రూ.50 పెంచిందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదలపై పెనుభారం మోపుతూ వారి నడ్డివిరుస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సుమిత్ర, వెంకటయ్యగౌడ్, నాగం శశిధర్‌రెడ్డి, అర్థం రవి, కాశన్న, నిరంజన్, బాలగౌడ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

జూలూరి రాములు సేవలు మరువలేనివి

చారకొండ: మాజీ సింగిల్ విండో చైర్మన్ జూలూరి రాములు గౌడ్ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఘనంగా ఈదమ్మ ఉత్సవాలు

తెలకపల్లి: మండల కేంద్రంలోని పసుపుల, భోగరాజు వంశస్తులు, రజకులు మల్లికార్జున రజక సంఘం ఆధ్వర్యంలో ఈదమ్మ ఉత్సవాలు వారం రోజులుగా జరుగుతున్నాయి. శుక్రవారం చివరి రోజు కావడంతో రజక మహిళలు బోనాలు అలంకరించుకుని ఈదమ్మ మాందాత వేషధారణలో డప్పుచప్పుళ్లతో జముకుమోతలతో బోనాలను అలంకరించుకుని గ్రామపురవీధుల్లో ఊరేగించారు.

కాంట్రాక్ట్ నియామకాలను రద్దు చేయాలి

అమ్రాబాద్: విద్యారంగంలో కాంట్రాక్ట్ నియామకాలను రద్దు చేయాలని ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన అమ్రాబాద్‌లో పలు పాఠశాలలను సందర్శించి ఎమ్మెల్సీగా తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో ఉన్న ప్రతిఒక్కరికి కార్పొరేట్ వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నానని వివరించారు. ఆయన వెంట వెంకటేష్, సాయితేజ, నవీన్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి మామిళ్లపల్లి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన మామిళ్లపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం

ఉప్పునుంతల: మండలంలో ప్రసిద్ధి చెందిన మామిళ్లపల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేది శనివారం నుంచి ఈనెల 12వ తేది ఆదివారం వరకు తొమ్మిది రోజులపాటు కనులపండువగా జరగనున్నాయి. ఈ ఉత్సవాల కోసం ఆలయాన్ని ముస్తాబు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రామస్వామిగౌడ్, సర్పంచ్ కదారి కల్పన, ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఆలయం ఇన్‌చార్జ్ ఈఓ శ్రీనివాస్‌రావులు తెలిపారు.

ఉత్సవ కార్యక్రమాలు...

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 4వ తేదిన శనివారం అధ్యాయనోత్సవం, అంకురార్పణతో లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 5న ఆదివారం ధ్వజారోహణం, రాత్రి బేరీ పూజ, హంసవాహన సేవలు, 6న సోమవారం హోమం, బలిహరణం, గరుడ వాహన సేవ, మోహిని సేవ, ఉదయం 11 గంటలకు ఎదుర్కోళ్లు, మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరిపించనున్నారు. ఈనెల 7న మంగళవారం గజవాహన సేవ, రథోత్సవం జరుగనుంది. ఈనెల 8న బుధవారం స్వామి వారికి పలురకాల పూజలు, రాత్రి అశ్వవాహన సేవ, దీపోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈనెల ఈనెల 9వ తేది గురువారం భూతేశ్వరీ మాత పూజ, చక్రతీర్థం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఇద్దరి రిమాండ్

వెల్దండ: విధి నిర్వహణలో ఉన్న పోలీస్‌సిబ్బందిపై దాడిచేసిన ఇద్దరిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న బ్లూకోర్టు మండల కేంద్రంలో గస్తీ నిర్వహిస్తుండగా మండల కేంద్రలో గొడవ జరిగిందని సమాచారంతో పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లారు. అక్కడికి వెళ్లిన పోలీసులు వారికి నచ్చజెప్పుతుండగానే గుంపులోని ఇద్దరు యువకులు పోలీస్‌సిబ్బందిపై దాడి చేశారు. ఇదే విషయమై సిబ్బంది ఫిర్యాదుతో దాడిచేసిన ఇద్దరి యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని ఆందోళన

పెద్దకొత్తపల్లి: మండలంలోని జొన్నలబొగుడలో సీసీ రోడ్డు వేయాలని ప్రశ్నించినందుకు ఎస్‌ఐతో దాడి చేయించారని బహుజన పార్టీ నాయకులు స్థానిక బస్టాండ్‌లో ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేపట్టారు. అకారణంగా రాజశేఖర్‌పై దాడి చేసిన ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని బీఎస్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కోరారు. కార్యక్రమంలో శేఖరయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా యాదిలాల్

కల్వకుర్తిరూరల్: స్థానిక నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్‌గా యాదిలాల్‌ను నియమిస్తూ శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ నియామకపత్రం విడుదల చేశారు. న్యాయవాదిగా యాదిలాల్ వ్యవహరిస్తున్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

పెంట్లవెల్లి: మండలంలోని మాధవస్వామినగర్‌లో కాంగ్రెస్ నాయకుడు రంగినేని అభిలాష్‌రావు పర్యటించారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మదుగం నరసింహయాదవ్, ఈశ్వరయ్య, శివకాశీ, పుల్లయ్య, బీరయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

శంకు ప్రతిష్ఠాపన

ఉప్పునుంతల: మండలంలోని జప్తీ సదగోడులో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా శుక్రవారం గర్భగుడిలో శంకు ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్‌ఐ శేఖర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, సహదేవ్, ఆలయ కమిటీ చైర్మన్ మద్దెల మనోహర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



వెల్దండలో ప్రచారంలో నాయకులు



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

లింగాల: ఈనెల 13న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం మండలంలోని లింగాల, అంబట్‌పల్లి ఉన్నత పాఠశాలలు, సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల, కస్తూర్బా విద్యాలయం, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను పీఆర్టీయూ బృందం సందర్శించింది. అనంతరం ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను విడుదల చేశారు.

కందనూలు: అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మండలిలో ఉపాధ్యాయుల పక్షాన గళం వినిపించడంలో ఎల్లప్పుడూ ముందుండే తనకే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

వెల్దండ: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు నాగభూషణం, రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నయ్య, జిల్లా కోశాధికారి బాల్‌రాజ్, నెహ్రూప్రసాద్, వెంకటయ్య ఉన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



ఐతోలులో ఉపాధ్యాయులతో విద్యార్థులు

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మల్లేశ్వరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజేందర్‌సింగ్, రమేష్, ప్రవీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాల: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయులుగా మారి బోధన చేశారు. విద్యాలయం ప్రత్యేకాధికారి శారద ఆధ్వర్యంలో విద్యార్థినులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించారు.

వెల్దండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌హెం అంజయ్య, ఉపాధ్యాయులు రవికిరణ్, అమర్‌సింగ్, ఎఫినేటర్, అశోక్‌రెడ్డి, చంద్రశేఖర్ ఉన్నారు.

తాడూరు: మండలంలోని ఐతోలు, తుమ్మల సూగురు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, ఎస్‌ఎంసీ చైర్మన్ భాగ్యాభాయి, ఉపాధ్యాయులు సుధాకర్, అమరేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

'కంటివెలుగు' పరీక్షలు

తాడూరు: మండలంలోని ఇంద్రకల్, తుమ్మల సూగూరులో నిర్వహిస్తున్న కంటి వెలుగు పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం ప్రోగ్రాం డాక్టర్ ఎండీ ఇస్మాయిల్ పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు అవసరం ఉన్న వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు.

ఊర్కొండ: కంటివెలుగు శిబిరాలకు వచ్చే ప్రజల సమస్యలను తెలుసుకోవాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ వైద్యులకు సూచించారు. శుక్రవారం మండలంలోని బొమ్మరాజుపల్లిలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపీటీసీ గోపాల్, గ్రామ సెక్రటరీ వెంకటేశ్వర్, వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.




కంటివెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్, డీఎంహెచ్‌ఓ

పట్టుదలతో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

వెల్దండ: విద్యార్థులు పట్టుదల, కృషితో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథులుగా ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ, సర్పంచ్ భూపతిరెడ్డి, ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి, అర్జున్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సదానందంగౌడ్, అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తిరూరల్: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని ఉమ్మడి పాలమూరు జిల్లా శాసనమండలి సభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో విక్టోరియా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, బ్యూటిషన్‌లో ఇచ్చిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు ఎజాస్, శ్రీనివాసులు, షానావాజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.